

కాప్రా సాయిబాబానగర్ ప్రధాన రోడ్డులో బీఆర్ఎస్ ర్యాలీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు



ఘట్‌కేసర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



అల్వాల్ సర్కిల్‌లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికీ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



కీసరలో ప్రచారం చేస్తున్న నేతలు



గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సునీతా రాముయాదవ్

## ఓటమి అంచులో ప్రతిపక్షాలు

ఐదునెలల్లో కాంగ్రెస్ చేసిందేమీలేదు..

కాప్రా, చర్లపల్లి, మల్కాజిగిరిలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అభ్యర్థి రాగిడి ప్రచారం

ఘట్‌కేసర్‌లో ఎమ్మెల్యే మల్లారెడ్డి కార్నర్ మీటింగ్.. భారీగా కదలివచ్చిన పార్టీ శ్రేణులు,ప్రజలు

# బీఆర్ఎస్ గెలుపు తథ్యం

**కాప్రా, మే 9:** కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి డివిజన్ల పరిధిలో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ మహాపాదయాత్ర, ఇంటింటికీ ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. కాప్రాడివిజన్ పోచమ్మ ఆలయం వద్ద ఈ పాదయాత్ర ప్రారంభం కాగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ నియోజకవర్గం బీఆర్ఎస్ పరిశీలకులు జహంగీర్ పాషా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, హారతి తీసుకున్న అనంతరం వద్ద పాదయాత్ర ప్రారంభించారు. కాప్రా డివిజన్ నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరాగా, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు ముందుండి ప్రజలకు అభివాదాలు చేస్తూ సాయిబాబానగర్ వీధులు, ప్రధాన రహదారిపై పాదయాత్ర నిర్వహించారు. గులాబీమయమైన రహదారుల్లో పలు చోట్ల ప్రజలను పలుకరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటేయాలని అభ్యర్థి రాగిడి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ప్రజలందరూ ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐదు నెలల పాటు పాలించిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదనీ, ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. అనంతరం ప్రధాన రహదారిమీదుగా జమ్మిగడ్డకు తరలివెళ్లారు. ఈ మహా పాదయాత్రలో ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బద్రుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నవీన్‌గౌడ్, గిల్బర్ట్, భాస్కర్‌గౌడ్, కొండల్‌గౌడ్, ఎన్. మహేష్, వెంకటేష్, వెంకటేష్, శివకుమార్, ఎండీ గౌస్, చందు, బాలునాయక్, రఫీక్, సయ్యద్‌అలీ, రవీందర్‌రెడ్డి, సుజాత, సరోజ, సారా మాధురి, సరిత,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● **ఘట్‌కేసర్:** మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ఈప్రాంతం మరింత అభివద్ధి చెందాలంటే నాకు అందించిన మెజార్టీ కంటే ఎక్కువగా మెజార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అందించి గెలిపించాలని ఆయన కోరారు. మేడ్చల్ అభివృద్ధి నాతోనే సాధ్యమైందని మల్లారెడ్డి పేర్కొన్నారు. గతంలో ఉన్న ఎవరు కూడా మేడ్చల్, ఘట్‌కేసర్‌ను అభివృద్ధి చేయలేదని ఆయన పేర్కొన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,అభిమానులు, మహిళలు, కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● **మల్కాజిగిరి:** బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో స్పీడ్‌గా దూసుకెళ్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్ బొల్లారం ఏడు గుళ్లు, సెలెక్ట్ థియేటర్, ఓల్డ్ అల్వాల్ ఇందిరా గాంధీ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం, టెంపుల్ అల్వాల్, భాటియా బేకరీ, కొత్తబస్తీ, భూదేవినగర్, సుభాష్‌నగర్ నుంచి ఇందిరానగర్ వరకు ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఓటమి అంచున్న ఉన్నాయని, బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, అనిల్‌కిశోర్, రమేష్, మల్లేష్ గౌడ్, పరమేశ్, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, రమేష్, యాదగిరిగౌడ్, సరిత, సులోచన, హరిత, వర్ష, సుభాషిని, శ్రీమతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ చెంగిచర్లలో ఓటును అభ్యర్థిస్తున్న డిప్యూటీ మేయర్ లక్ష్మీ రవిగౌడ్



మహాపాదయాత్రలో బీఆర్ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, తదితరులు




చిలుకానగర్‌లో కరపత్రాలు, నమూనా బ్యాలెట్‌తో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గీత, రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్



నాచారంలో బూత్‌కమిటీ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్



మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



శామీర్‌పేటలో రాగిడి రజినీతో కలిసి ప్రచారం చేస్తున్న ఎంపీపీ ఎల్లూభాయి, జడ్పీటీసీ అనితలాలయ్య



పొన్నాల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్‌లో ప్రచారం నిర్వహించిన నాయకులు



అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ యూత్ కమిటీలతో సమావేశమైన కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్



మేడ్చల్ రూరల్: గౌడవెల్లి గ్రామంలో జగన్‌రెడ్డి తదితరులు ..



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత



జవహర్‌నగర్‌లో తెలంగాణ ఉద్యమకారుడు సింగన్న బాల్‌రాజ్..

## ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలి

### మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్




మాట్లాడుతున్న జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్, వీసీ హాల్‌లో మల్కాజిగిరి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్‌ఓలకు ఎన్నికలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా,పారదర్శకంగా జరిగేలా ఏఆర్‌ఓలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 శాతం ఓటర్ స్లిప్‌లను అందజేయాలని,పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఏఆర్‌ఓలు పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం ఆరు సింబల్ లోడింగ్ యూనిట్లను పోటీలో ఉన్ని అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచడం జరిగిందని మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీలో పలువురి చేరిక

ఉప్పల్, మే 9: హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డినగర్‌లో నందికంటి శివ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈటెల రాజేందర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వెంకన్న, వెంకటేశ్వర్లు, నాగరాజు, నారాయణ, శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే 'మర్రి' సతీమణి జన్మదినం



బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నివాసంలో గురువారం ఎమ్మెల్యే సతీమణి మర్రి మమతరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కుమారుడు దీరన్‌రెడ్డి, కూతురు అనుశ్రయతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేక్ కట్ చేసి మమతరెడ్డిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

*-మల్కాజిగిరి, మే 9*

## నిబంధనలు పాటించని వైన్స్ యాజమాన్యంపై కేసు

శామీర్‌పేట, మే 9 : నిబంధనలు పాటించని ఓ వైన్స్ యాజమాన్యంపై శామీర్‌పేట పోలీస్‌లు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి వైన్స్ మార్ట్ వెనుక షెటర్ తెరిచి కస్టమర్స్‌కి మద్యం అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంతో శామీర్‌పేట పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. సాధారణ సమయం కంటే ముందే వైన్స్ తెరిచి మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నపటికి నిబంధనలు అతిక్రమించి మామూలు సమయంలో కంటే ముందుగానే వైన్స్ తెరిచి కస్టమర్స్‌కి మద్యం అమ్ముతున్నందున లిక్కర్ మార్ట్ సూపర్‌వైసర్, వైన్స్ ఓనర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

### తనిఖీల్లో మద్యం పట్టివేత

తూంకుంటలో వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులు ఓ కారును తనిఖ చేయగా నాకౌట్ 12 బాటిల్స్, గుడ్ డే 32 బాటిల్స్, ఆఫీసర్ ఛాయిస్ 20 బాటిల్స్, మొత్తం 15 లీటర్ల మద్యాన్ని గుర్తించి పట్టుకున్నారు. నిర్వాహకులు అల్లంకి సుమన్‌గౌడ్, పుడారీ రమేశ్‌లను విచారించగా తూంకుంటలోని మారుతి వైన్స్ మార్ట్‌లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మోతాదుకు మించి మద్యం రవాణా చేస్తున్నందుకు కారుతో పాటు మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

మేడ్చల్, మే 9 : మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డిపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు తీర్మానించారు. మున్సిపాలిటీలో మొత్తం 23 వార్డులు ఉండగా 16 మంది అవిశ్వాసం తీర్మాన ప్రతిపై సంతకాలు చేసి.. జిల్లా కలెక్టర్‌కు అందజేసి, అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. వైస్ చైర్మన్ రమేశ్‌తో పాటు కౌన్సిలర్లు మానసశ్రావణ్ గుప్తా, సరితామల్లేశ్ గౌడ్, దేవరాజ్, స్వామియాదవ్, మణికంఠ గౌడ్, సాయికుమార్, చాపరాజు, శివకుమార్‌యాదవ్, సుహాసిని, ప్రియాంక మధుకర్, హరికృష్ణ యాదవ్ , తదితరులు తీర్మాన ప్రతిపై సంతకాలు చేశారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM METROPOLITAN MAGISTRATE, MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT KUSAIGUDA**

O.S.No.: 281 of 2022

Between:
Smt. C.Jayanthi ... Plaintiffs
AND
Maa Santhoshi Chit Fund, & others. ... Defendants

Chakradhara Moharana, S/o. Dhadi Maharana, Aged about 61 years, Occ: Managing Partner/ Foremen, of Maa Santhoshi Chit Fund, R/o Badhahisahi Village, Pahanga Post, Cuttack District, Odissa State, PIN: 754004. ...Defendants No.3.

Please take notice that the above original suit is filed against you and the same is posted to 05-06-2024 for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date, failing which the matter will be decided ex-parte.

(BY HON'BLE COURT ORDER)
**M/s. B.Rajasekhara Reddy,**
Advocate,
158, Kimtee Colony, Tarnaka,
Secunderabad, PIN: 500017.
**Phone: 9848027299**